


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శనివారం 20 సెప్టెంబర్ 2025 పేజీలు 06

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం ఆసిఫాబాద్


ఓటరు జాబితా సరిపోల్చే కార్యక్రమాన్ని

## పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి



2లో



## ఎంతో ఉన్నతమైనది ఉపాధ్యాయ వృత్తి

● మానవ జీవితంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నది ● విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుంది ● జిల్లాలో నూతనంగా 270 మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగింది ● ఉపాద్యాయులు విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేలా కృషి చేయాలి ● పిల్లలు ఆటలు, పాటల ద్వారా అధికంగా నేర్చుకుంటారు ● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

2లో

## సంక్షేమ,ప్రభుత్వ అభివృద్ధి పథకాలను

అర్హులైన క్రైస్తవ మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలని

- రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కమిషన్ చైర్మన్ దీపక్ జాన్



**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

సంక్షేమ, ప్రభుత్వ అభివృద్ధి,పథకాలను అర్హులైన క్రైస్తవ మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కమిషన్ చైర్మన్ దీపక్ జాన్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో క్రైస్తవ మైనారిటీల సమస్యలపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమక్షంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని క్రైస్తవులు అభివృద్ధి సాధించాలని అన్నారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో చర్చి నిర్మాణాల కోసం స్థలాల కేటాయింపు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, క్రైస్తవుల కుల, వివాహ ధ్రువీకరణ పత్రాల మంజూరు, సమాధుల కోసం స్థలాల కేటాయింపు తదితర అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రైస్తవ మైనారిటీల సమస్యల పరిష్కారానికి తగిన సిఫారసులు ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇచ్చారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రైస్తవ మైనార్టీల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన క్రైస్తవులకు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత శాఖాధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. చర్చి, కమ్యూనిటీ హాల్ నిర్మాణ అనుమతుల విషయంలో అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ స్పష్టం



చేశారు. అంతకు ముందు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు తమ సమస్యలను కమిషన్ చైర్మన్ కు వివరించారు. అనంతరం కలెక్టర్, చైర్మన్ ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, అసోసియేట్ పాస్టర్లు, జిల్లా స్థాయి క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు

## ప్రశాంతంగా జరుపుకోవాలి

- జిల్లాలో ఆసాంఘిక కార్యకలాపాలు కల్తీకల్లు, గేమింగ్, ఓపెన్ డ్రింకింగ్ పూర్తిగా అరికట్టాలి - గంజాయి రహిత జిల్లా నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి - ఉత్తమ ప్రతిభ కనబరిచిన 30 మంది సిబ్బందికి అధికారులకు ప్రశంసా పత్రాలు - ఎస్పీ అఖిల్ మహాజన్

2 లో



ఓటరు జాబితాల సరి పోల్చే

## ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

2002, 2025 ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002, 2025 ఓటరు జాబితాల సరిపోల్చే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఓటర్ల జాబితాల మధ్య విశ్లేషణ, మ్యాచింగ్, బ్యాచింగ్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా పరిశీలనను వ్యవస్థీకృతంగా నిర్వహించేందుకు 4 కేటగిరీలుగా విభజించి తదనగుణంగా నిర్దేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేటగిరీ ఎ-లో 2002, 2025 రెండింటి జాబితా లోనూ ఒకే వ్యక్తి పేరు ఉన్నట్లయితే ఏ విధమైన డాక్యుమెంట్ అవసరం లేదని, ఈ చర్య




స్పష్టంగా సరిపోలిన కేటగిరీగా పరిగణించబడుతుందని తెలిపారు. కేటగిరీ బి-2002 జాబితాలో పేరు లేదు, కానీ వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 కన్నా ముందు అయి ఉండాలని, అటువంటి వారు ఎన్నికల సంఘం సూచించిన 11 డాక్యుమెంట్లలో కనీసం ఒక్కటిలి సమర్పించాలని తెలిపారు. కేటగిరీ సిలో 2002 జాబితాలో పేరు లేదు, వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 నుండి 2002 మధ్య (తద్వారా 18 సంవత్సరాలు కన్నా తక్కువ వయస్సు) అటువంటి వారు ఒక స్వీయ డాక్యుమెంట్, కుటుంబ సంబంధిత డాక్యుమెంట్ మర్పించాలని తెలిపారు. ( మిగితా...2లో )

అటవీ,గిరిజన ప్రాంతాల పరిధిలో

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్,సెప్టెంబర్19,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంతాల పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, రహదారులు, భవనాల శాఖల ద్వారా మంజూరైన పనులపై సమగ్ర సమీక్ష జరిపారు. ఇప్పటికే చేపట్టిన పనుల పురోగతిని, అటవీ అనుమతుల మంజూరు స్థితిని వివరంగా అధికారుల వద్ద నుండి తెలుసుకున్నారు. అటవీ ప్రాంతాల్లో ప్రాజెక్టులు అమలు చేయడంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు సమన్వయం అవసరమని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ, అటవీ శాఖలు కలసి జాయింట్ సర్వే చేపట్టి, భూవివాదాలు లేకుండా పనులను పూర్తి చేయాలని సూచించారు. అలాగే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ సర్వే, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టాలని, అభివృద్ధి పనుల పర్యవేక్షణ వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎఫ్ఓ నాగినిబాను, బైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# ఎంతో ఉన్నతమైనది ఉపాధ్యాయ వృత్తి

**- మానవ జీవితంలో విద్యకు ప్రాముఖ్యత ఉన్నది- విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుంది- జిల్లాలో నూతనంగా 270 మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగింది- ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేలా కృషి చేయాలి- పిల్లలు ఆటలు, పాటల ద్వారా అధికంగా నేర్చుకుంటారు**

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా టి. ఎల్. ఎం. మేళాకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవితవ్యాన్ని బంగారుమయం చేసి, వారి జీవితాలను తీర్చిదిద్దే బాధ్యత గల వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. పిల్లల తల్లిదండ్రులలో దినసరి కూలీలు, ఉద్యోగులు, అనేక రంగాలలో పనిచేస్తున్న వారు



ఉంటారని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉన్నతమైన విద్యను అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తారని తెలిపారు. పిల్లల అవసరాలు తీర్చి ఏకాగ్రతతో చదువుకునేందుకు అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇంగ్లీష్, హిందీ, తెలుగు భాషలలో చదవడం, రాయడం, మాట్లాడడం తప్పనిసరిగా వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. సాధారణ విద్యార్థుల కంటే ఉపాధ్యాయుల పిల్లలలో అభ్యసన నైపుణ్యాలు మెరుగ్గా ఉంటాయని,ఇదే స్థాయిలో విద్యార్థులందరిలో పఠన సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. తల్లితండ్రులు తమ పిల్లలకు మెరుగైన విద్యను అందించేందుకు ఇతర ప్రాంతాలలో స్థిరపడి చదువు నేర్పించేందుకు కృషి చేస్తూ ఉంటారని తెలిపారు.మానవ జీవితంలో విద్యకు అంతటి ప్రాముఖ్యత ఉంటుందని, చిన్నపిల్లలు ఏ విషయాన్నైనా త్వరగా నేర్చుకుంటారని అన్నారు. కొంత మంది చదువు లేని తల్లిదండ్రులు వారి పిల్లలకు ఉన్నత విద్యను అందించేందుకు శ్రమిస్తుంటారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించి ప్రతి విద్యార్థి చదువుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్య, అభ్యాసన ప్రమాణాలను మెరుగు పరచడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాల నడుమ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని, ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర అనేక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి చదువు ఆవశ్యకతను తెలియజేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో అవసరమైన సదుపాయాలపై ప్రతిపాదనలు సమర్పిస్తే సమకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో వంటశాల, భోజనశాల, ఇతర సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో నూతనంగా 270 మంది ఉపాధ్యాయులను నియమించి విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పాఠశాలలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి ప్రతి రోజు క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేలా కృషి చేయాలని తెలిపారు. చదివితే కలిగే ప్రయోజనాలు ఆలస్యంగా తెలుస్తాయని, ఉపాధ్యాయులు లర్నింగ్, టీచింగ్ పద్ధతులను విద్యార్థులకు అర్థమయ్యేలా పాటించాలని తెలిపారు. పిల్లలు ఆటలు, పాటల ద్వారా అధికంగా నేర్చుకుంటారని, పిల్లలలో చదువుపై ఆసక్తి కలిగేలా కథలు, ఇతర అంశాల రూపంలో ఆకర్షించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం సైన్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆవిష్కరణలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఓటరు జాబితా సరిపోల్చే కార్యక్రమాన్ని

# పకడ్బందీగా నిర్వహించాలి

**- రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

ఓటరు జాబితా సరిపోల్చే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి మాట్లాడుతూ 2002, 2025 ఓటరు జాబితాలను సరి పోల్చే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల అధికారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలు, శాసనసభ నియోజకవర్గాల వారీగా మ్యాపింగ్ చేపట్టాలని, 2002, 2025 ఓటర్ జాబితాను సరి పోల్చేందుకు ఎ. బి. సి. డి. విభాగాలుగా విభజించాలని తెలిపారు. అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు ఈనెల 23వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేసి, ఈ నెల 24వ తేదీన రాష్ట్ర ఎన్నికల అధికారికి నిర్ణీత నమూనాలో నివేదిక సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్ల ఖాళీలను భర్తీ చేయాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజసవ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఆసిఫాబాద్, సిర్పూర్




నియోజకవర్గాల పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. 2002, 2025 ఓటరు జాబితాలను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం 4 కేటగిరీలుగా విభజించి వివరాలను నిర్ణీత ప్రొఫార్మాలో ఈ నెల 24వ తేదీన సమర్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్ల ఖాళీలను భర్తీ చేసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను

# పకడ్బందీగా నిర్వహించాలి

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**మొదటి పేజీ తరువాయి...**

కేటగిరీ డి- 2002లో పేరు లేదు, 2004 తర్వాత జన్మించినవారు కానీ, 2025 జాబితాలో పేరు ఉందంటే ఒక స్వీయ డాక్యుమెంట్, తల్లిదండ్రుల డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. ఈ నెల 24వ తేదీ గా నివేదికలు సమర్పించాలని తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా నివేదికలు రూపొందించాలని తెలిపారు. నిర్దేశిత గడుపులోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పిల్లలు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను ఎన్నికల విభాగం అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**- ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

రానున్న దుర్గాదేవి , శారదా దేవి నవరాత్రి ఉత్సవాలకు జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి సంసిద్ధమై ఉందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు.శుక్రవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం నందు ఆదిలాబాద్ జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడానికి సహకరించిన ప్రజలకు, కృషిచేసిన ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది అధికారికి అభినందనలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపడానికి ప్రత్యేక కార్యచరణను అవలంబించనున్నట్లు అందులో భాగంగానే కల్తీకల్లు, ఓపెన్ డ్రింకింగ్, గ్యాంబ్లింగ్, గేమింగ్, మట్కా లాంటి వాటిని పూర్తిగా రూపుమాపేల కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల పరిధిలో రాజ్యాంగ విరుద్ధంగా విడీసీలు ఎలాంటి కార్యకలాపాలను నిర్వహించకుండా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా నిర్మించడానికి జిల్లాలోని ప్రతి ఒక్క పోలీసు అధికారి పూర్తి స్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని గంజాయిని అరికట్టాలని తెలిపారు. రానున్న దుర్గ నవరాత్రి మరియు శారదా దేవి ఉత్సవాలలో మండలాల పరిధిలోని ప్రతి ఒక్క గ్రామాలలో కమిటీ సభ్యులచే సమావేశాలు ఏర్పాటుచేసి డీజేలను ఏర్పాటు చేయరాదని, రాత్రి సమయాలలో మండపాలలో మగ వ్యక్తులు ఉండేలా చూసుకోవాలని, మహిళలకు రక్షణగా షీ టీం బృందాలు ఈవ్ టీజింగ్ జరగకుండా పర్యవేక్షిస్తుంటాయని, ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలియజేయాలన్నారు. ప్రజలకు విద్యార్థులకు చట్టం పట్ల నేరాల పట్ల భవిష్యత్తు పట్ల అవగాహన కల్పించే విధంగా ప్రజలతో విద్యార్థులతో సత్సంబంధాలను మెరుగుపరిచే విధంగా నూతన కార్యక్రమాలను వచ్చే నెలలో ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. అందులో భాగంగా ట్రాఫిక్ సైబర్‌లపై అవగాహన కార్యక్రమాలు, ఆంటీ డ్రగ్ క్లబ్, మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళ, రోడ్ సేఫ్టీ క్లబ్, కాకి కిడ్స్ లాంటి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో ఆదివాసి యువతకు త్వరలో డ్రైవింగ్ లైసెన్స్ మేళాను ఏర్పాటు చేసి మారుమూల ఆదివాసి గిరిజన యువకులకు లైసెన్స్‌ను ఏర్పాటు చేసే విధంగా కార్యచరణ రూపొందించాలని తెలిపారు. రౌడీలు సస్పెక్ట్‌లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా కఠినమైన చర్యలతో కట్టడి చేయాలని సూచించారు. ప్రజలను వడ్డీ పేరుతో నడ్డి విరిచే వ్యాపారుల పట్ల చట్ట ప్రకారం కఠినమైన చర్యలతో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. నెల రోజుల వ్యవధిలో జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 30మంది సిబ్బంది అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రోత్సహించడం జరిగింది.రాత్రి సమయాలలో ఫింగర్ ప్రింట్స్ పరికరం ద్వారా తనిఖీలు నిర్వహిస్తూ అనవసరంగా తిరిగి వారి నీ కట్టడి చేయాలని నేరస్తులను పట్టుకునేందుకు కనుగొనేందుకుఇలాంటి చర్యలు ఉపయోగ పడతాయని సూచించారు. పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన కేసుల ప్రస్తుత స్థితిగతులు దర్యాప్తు కేసుల పురోగతిపై ప్రతి ఒక్క కేసును క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్,డీఎస్పీలు పోతారం శ్రీనివాస్,ఎల్ జీవన్‌రెడ్డి,సీహెచ్ నాగేందర్, హాసీబుల్ల, ఇంద్ర వర్ధన్, సీఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు డిసిఆర్బి, ఎన్ఐబి, ఐటి కోర్, కమ్యూనికేషన్,ఫింగర్ ప్రింట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బాధ్యతాయుతంగా అధికారులు

# విధులు నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మందమర్రి,సెప్టెంబర్ 19,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ సతీష్ కుమార్ తో కలిసి సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సేవల కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, విధులు బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియలో భాగంగా పనులను నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతి గదులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధులలో సమయపాలన పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంతో పాటు వెంకటాపూర్ గ్రామంలో సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేశారు. వెంకటాపూర్ గ్రామంలో నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణ పై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దసరా పండగ అయ్యాక ఇస్తారా చీరలు

### - బిఆర్ఎస్ నాయకురాలు సునీత రెడ్డి



**తలమడుగు సెప్టెంబర్ 19 సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం మహిళలను నమ్మించి మోసం చేస్తుందని బిఆర్ఎస్ జిల్లా నాయకురాలు కాటిపెల్లి సునీత రెడ్డి ఆరోపించారు. తలమడుగు మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకఎగుయురుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర పండగగా దసరాను ఎంతో వైభవంగా మహిళలంతా సంతోషంగా చేసే పండగ ఈ పండగకు కెసిఆర్ ఆడబిడ్డలందరికీ చీరలు పంపిణీ చేసి అందర్నీ ఒకేలా చూసిన ఆయన ఈ ప్రభుత్వం కెసిఆర్ తీసుకొచ్చిన పథకాన్ని కాపీ చేసి చీరలు ఇస్తామని హామీ ఇచ్చి పండగ ప్రారంభం కానే ఉంది చీరలు ఇప్పటికీ ఇవ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. మహిళలకు ఇస్తామన్న రూ. 2500 ఎక్కడికి పోయాయని, మహిళా సంఘాలకు రూ. 15000 ఇస్తామన్న హామీలు రాష్ట్ర ముఖ్యమంత్రి కి గుర్తే లేదని మండిపడ్డారు. గ్యాస్ సిలిండర్ రూ.500 కూడా చాలామంది ప్రజలకు అకౌంట్లో పడటం లేదని ఆరోపించారు. పథకాలను సరిగ్గా అమలు చేయాలని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనియెడల ప్రజలే మీకు త్వరలో బుద్ధి చెప్పి గద్దెను దించుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమ్మక్క, పావని, సుగుణ, లక్ష్మి, సంగీత, వెంకటమ్మ లు ఉన్నారు.

## ఆశ్రమ పాఠశాలల ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసిన ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్,సెప్టెంబర్19, సూర్య మేజర్ న్యూస్ :** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క శుక్రవారం [illegible] మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సుగుణక్క మంత్రి దృష్టికి పలు అంశాలను తీసుకెళ్లారు. ముఖ్యంగా గత 10 నెలలుగా బకాయిగా ఉన్న వేతనాలను తక్షణం విడుదల చేయాలని, ప్రస్తుతం అమలులో ఉన్న క్యాటరింగ్ విధానాన్ని రద్దు చేసి,జి.ఒ.60 ప్రకారం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంలో వేతనాలు చెల్లించాలన్నారు. వేతన సమస్యల పరిష్కారం కోసం గత కొన్ని రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో, వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం సమస్య పరిష్కారానికి కట్టుబడి ఉందని, రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమ్మె విరమించేలా చర్యలు జరిపేందుకు తాను కూడా వారితో మాట్లాడుతానని చెప్పారు. వెంటనే ఉట్నూర్ ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేలకు ఫోన్ చేసి సమ్మె విరమించేలా చూడాలని తగిన ఆదేశాలు జారీ చేశారు.సుగుణక్క మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను మంత్రికి విన్నవించానని,మంత్రి సానుకూలంగా స్పందించినందున త్వరలోనే సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. కార్మికులు సమ్మె విరమించి విధుల్లో చేరాలని విజ్ఞప్తి చేశారు.



# రైల్వే కార్మికులకు కేంద్ర ప్రభుత్వం

## ఎనిమిదవ వేతన సంఘం అమలు చేయాలి

### - బెల్లంపల్లిలో మజ్దూర్ యూనియన్ ధర్నా

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా రైల్వేమెన్ ఫెడరేషన్ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకత్వ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా నిర్వహించే ధర్నాలో భాగంగా శుక్రవారం బెల్లంపల్లి పట్టణం లోని రైల్వే సీ అండ్ డబ్ల్యూ డీ పో షెడ్ ఎదుట లోకో పైలట్ క్రూ లాబీ ఎదుట స్వచ్ఛందంగా కార్మికులతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ చైర్మన్ ఎస్ నాగరాజు మాట్లాడారు. కేంద్ర



ప్రభుత్వం రైల్వే కార్మికుల ఎడల నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే రైల్వే కార్మికుల ఎనిమిదవ వేతన సంఘం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైల్వే లోకో పైలట్లకు కేంద్ర ప్రభుత్వం కిలో మీటర్ కు 25 శాతం అలవెన్స్ చెల్లించాలని వీటి నుంచి 70 శాతం ఇన్కమ్ టాక్స్ మినహాయించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విలువలతో కూడిన వేతన సంఘాన్ని వెంటనే ప్రకటించి జనవరి 2026 నుండి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ జి.సాంబశివుడు, ట్రెజరర్ షోకిన్ మీనా, నాయకులు నిరాజ్ అగర్వాల్, కె.శంకరయ్య, యూనియన్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో

# బతుకమ్మ సంబరాలు

### - ఎన్ఎస్ఎస్ యూనిట్, విమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

**కాగజ్ నగర్ టౌన్ సెప్టెంబర్ 19 సూర్య మేజర్ న్యూస్** గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, కాగజ్‌నగర్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్, విమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు



ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ యొక్క ప్రాశస్త్యాన్ని వివరించారు. ఈ పండుగ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, రాబోయే తరాలకు ఇది స్ఫూర్తిదాయకంగా ఉండాలని ఆకాంక్షించారు.కళాశాల టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ తూరురు దత్తాత్రేయ, విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ లెక్చరర్ బీ. రోజ్ మేరీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో అందరూ భాగస్వామ్యులు అవ్వాలి

**సారంగాపూర్,సెప్టెంబర్ 20,సూర్య మేజర్ న్యూస్** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో అందరూ భాగస్వాములు అవ్వాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు.మండల కేంద్రంలో మరియు అడెల్లి ఆలయ ఆవరణలో శుక్రవారం రోజు నిర్వహించిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే,ఎలాంటి అనారోగ్యం దరిచేరదని,పరిసరాల పరిశుభ్రతకు అందరూ సహకారం అందించాలని, ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మి కాంతారావు,మండల పంచాయతీ అధికారి అజీజ్ ఖాన్,అడెల్లి ఆలయ చైర్మన్ భోజా గౌడ్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఆశా కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### సిరికొండలో మండల బాలల

# పరిరక్షణ కమిటీ ఏర్పాటు

**సిరికొండ, సెప్టెంబర్ 19: సూర్య మేజర్ న్యూస్** సిరికొండ మండల కేంద్రంలో మండల బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్, డిసిపియు సోషల్ వర్కర్ రవికాంత్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో అంగన్వాడీ సూపర్వైజర్ కన్వీనర్గా వ్యవహరించగా, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, ఏపీఓ, ఏపీఎం, మండల సమాఖ్య అధ్యక్షులు, ఎన్జీవో సభ్యులు, కిషోర్ బాలురు, బాలికలు సభ్యులుగా ఉన్నారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ గ్రామాల్లోని పిల్లలందరికీ వారి హక్కులు అందేలా చూడటం కమిటీ ప్రధాన బాధ్యత అని అన్నారు. ప్రతి గ్రామంలోని బాలల పరిరక్షణ కమిటీ తప్పనిసరిగా ప్రతి నెల సమావేశం నిర్వహించి పిల్లల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్ తుకారాం మాట్లాడుతూ గ్రామాల్లో బాల కార్మికత్వం, బాల్యవివాహాలు జరగకుండా అధికారులు, కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. ప్రతి బాలబాలిక పాఠశాలల్లో తప్పనిసరిగా చదువుకునేలా చూడాలని పిలుపునిచ్చారు.మండల స్పెషల్ ఆఫీసర్ ఫణీంద్ర మాట్లాడుతూ బాలల హక్కులు, కమిటీ విధులు, బాల్యవివాహాల నిరోధంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఉపేంద్ర, ఎంపీఓ సంతోష్, అంగన్వాడీ సూపర్ సూపర్వైజర్ విమలా ఇతర మండల అధికారులు పాల్గొన్నారు.



# వినియోగదారులకు

## నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు

## - టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. డైరెక్టర్ ఆపరేషన్ టి. మధుసూదన్

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :** వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు




తీసుకోవడం జరుగుతుందని టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. డైరెక్టర్ ఆపరేషన్ టి. మధుసూదన్ అన్నారు. శుక్రవారం చీఫ్ ఇంజనీర్ ఆపరేషన్ 1 అశోక్ తో కలిసి జిల్లాలోని విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆపరేషన్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు



తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, అవసరమైన అన్ని రకాల పరికరాలు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లా లోని అన్ని సబ్ - స్టేషన్ లకు ప్రత్యామ్నాయ లైన్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ ల ఫెయిల్యూర్స్ తగ్గించడానికి మెయింటెనెన్స్ చేపట్టాలని, అన్ని లైన్లు, ట్రాన్స్ఫార్మర్ లు పరిశీలించి ప్రమాదకారక ప్రాంతాలు గుర్తించి, వాటిని సరి చేసేలా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉద్యోగులు పని చేసేటప్పుడు అన్ని రకాల భద్రతా పరికరాలు ఉపయోగిస్తూ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని రకాల అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్. ఈ .రాథోడ్ శేషా రావు, డి.ఈ.ఈ.లు, ఎ.డి.ఈ.లు, ఎ.ఈ.లు, సబ్ ఇంజనీర్, అకౌంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీయం ఆర్ఎఫ్ చెక్కులు

## పంపిణీ చేసిన కంది శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్, సెప్టెంబర్19, సూర్య మేజర్ న్యూస్** పేద బడుగు బలహీన వర్గాల సంక్షేం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. పేదల వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధినుండి వచ్చిన చెక్కులను ఆయన తన క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు అందించారు. మొత్తం 14 లక్షల విలువ గల 27 చెక్కులను లబ్దిదారులకు



అందించారు. సీయంఆర్ ఎఫ్ సహాయం కోసం తన క్యాంపు కార్యాలయం లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసామని ఆసుపత్రుల్లో డబ్బుల పెట్టి వైద్యం చేయించుకున్నవారికి ముఖ్య మంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సాయంకోసం దరఖాస్తు పెట్టుకోవచ్చన్నారు. అటు చెక్కులు అందుకున్నవారు ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృషి చేసిన కంది శ్రీనివాస రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిమ్మ సంతోష్ , మునిగెల నర్సింగ్ , సామ రూపేష్ రెడ్డి ,నాగర్కర్ శంకర్ , అల్లెట్టి నాగన్న , ఫైజుల్లా ఖాన్ , గుడిపల్లి నగేష్, కొండ గంగాధర్, బండారి సతీష్ , సందానర్సింగ్, రామ్ కుమార్ లోకప్రవీణ్ రెడ్డి, మంచాల మల్లయ్య, రావుల సోమన్న యాదవ్,రమేష్ రాంరెడ్డి ,మహమూద్ ,లత, సోనియామంథని, ఉయిక ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ నిర్వహణకు

# అధికారులు చర్యలు చేపట్టాలి

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






**నిర్మల్ ప్రతినిధి, సూర్య మజర్ న్యూస్ :** స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ హైదరాబాదు నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, నకిలీ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో చివరగా 2002లో ఎస్ఐఆర్ చేయడం జరిగిందని తెలిపారు. ఎస్ఐఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రెయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు.

అనంతరం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ, పర్యవేక్షకులు తగినంత మంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, ఎస్ఐఆర్ నిర్వహణపై మాస్టర్ ట్రెయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి అవగాహన కలిగేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ నిర్వహణకు ముందుగానే ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ వివరాలను 2025 ఎస్ఎస్ఆర్ డేటా తో సరిపోల్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో స్వచ్ఛత హై సేవా కార్యక్రమం నిర్వహణ

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం స్వచ్ఛత హై సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా పోచమ్మ చెరువు పరిసరాలను శుభ్రపరిచే ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరిగింది. చెరువు చుట్టుపక్కల పేరుకుపోయిన చెత్తను తొలగించడం ద్వారా స్థానిక ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించే దిశగా చర్యలు



తీసుకోబడినవి. అదేవిధంగా వార్డు నం. 4 లోని పార్కులో పేరుకుపోయిన చెత్తను సిబ్బంది సమిష్టిగా తొలగించారు. పార్కును శుభ్రపరచి, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా ఈ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ ప్రత్యక్షంగా పాల్గొని సిబ్బందికి పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. శుభ్రత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా, ప్రజలందరూ కలిసికట్టుగా పాల్గొనాల్సిన అవసరం ఉందని అలా చేసినప్పుడే మన బెల్లంపల్లి పట్టణాన్ని చెత్త రహిత పట్టణముగా తీర్చి దిద్దగలమని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఈ విధమైన కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించాలని కోరారు.

## బెల్లంపల్లి సీవోఈ పాఠశాలలో సమతుల్యత ఆహారంపై అవగాహన కార్యక్రమం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో హోమ్ సైన్స్ ఫుడ్స్ అండ్ న్యూట్రిషన్, సైంటిస్టుగా పని చేసే డాక్టర్ ప్రియ సుగంధి ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లిలోని బాలుర గురుకుల సీవోఈ పాఠశాల, కాలేజీలో స్వచ్ఛచవ్ పెయింటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం సమతుల్య ఆహారం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయసాగర్, సూపరింటెండెంట్ రాజశేఖర్, పీఎం ఇన్‌చార్జ్ కమలాకర్, మల్లికార్జున్, శివతేజ, స్రవంతి, ప్రవీణ్, మహేశ్, శశికుమార్ పాల్గొన్నారు. విజేతలకు బహుమానాలు అందచేశారు.




## కాంగ్రెస్ నేత ఓదేలు కుటుంబానికి నాయకుల పరామర్శ

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి పట్టణం టేకుల బస్తీలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కన్నూరు ఓదెలు కుటుంబాన్ని శుక్రవారం



కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య పరామర్శించారు. ఈ మేరకు ఓదెలు చిన్న కుమారుడు కాంగ్రెస్ పార్టీ 15వ వార్డు ఇంచార్జ్ కన్నూరి వెంకటేష్‌ను,అతని పెద్ద సోదరుడు కన్నూరి రాజలింగు లను పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడారు. ఓదెలు 70 సంవత్స రాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేశారన్నారు. కాంగ్రెస్ పార్టీకి అంకితమై పనిచేసిన ఓదెలు ను కార్యకర్తలు ఆదర్శనగా తీసుకొని కార్యకర్తలు పార్టీకి అంకితమై పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డెబ్బేటి రమేష్, గౌడుగు రఘు, సిల్వేరి సత్యనారాయణ, బండి లక్ష్మణ్, రామగిరి శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, లెంకల శ్రీనివాస్, సొగాల రవికుమార్, అల్లం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

## - మండల డీఎల్పీఓ ఫణీందర్- సుంకిడి లో వైద్య శిబిరం

**సిరికొండ, సెప్టెంబర్ 19: సూర్య మేజర్ న్యూస్** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం ద్వారా వ్యాధులు దరి చేరవని మండల డీఎల్పీఓ ఫణీందర్ అన్నారు. సిరికొండ మండల సుంకిడి గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపు ను మండల డీఎల్పీఓ ఫణీందర్, ఎంపీడీఓ రవీందర్, ఎంవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎల్పీఓ ఫణీందర్ మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని సూచించారు. తలనొప్పి, చలి, అధిక జ్వరం, వణుకు, జ్వరం తగ్గిన తర్వాత అధిక చెమటలు, నీరసం వంటి లక్షణాలు ఉంటే వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని పిలుపునిచ్చారు. పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ జరిగితే ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభించే ఉచిత చికిత్స పొందడం ద్వారా ప్రాణనష్టం జరగకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. వర్షాకాలంలో దోమల వల్ల వచ్చే వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటామని, రోగులకు ఉచిత మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు జారుబాయి, సుశీల, సిహెచ్ఓ మహేష్, ఆశా వర్కర్ దేవశీలా జ్యోతి ,తదితరులు పాల్గొన్నారు.



# అత్యుత్తమ సింగరేణి సీఎండీగా

## ప్రతిష్ఠాత్మక పురస్కారం పొందిన బలరాం

**బెల్లంపల్లి, సెప్టెంబరు 19, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో నడుపుతూ, గత ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో పాటు వివిధ వ్యాపార విస్తరణ చర్యలతో సంస్థకు




గట్టి ఆర్థిక పునాదులు వేసిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాంకు మరో ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సంస్థల నాయకుల కేటగిరీలో అత్యుత్తమ సీఎండీ గా గుర్తిస్తూ ప్రతిష్టాత్మక ఏసియా పసిఫిక్ హెచ్ఆర్ఎం కాంగ్రెస్ వారు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఏసియా పసిఫిక్ హెచ్ ఆర్ ఎం కాంగ్రెస్ వారు గురువారం రోజున సాయంత్రం బెంగళూరులో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో ఈ అవార్డును ఆయన స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈస్టర్న్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ఇన్ మేనేజ్మెంట్ (కోల్కతా) చైర్మన్, డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.పి.బెనర్జీ, అడ్వాంటెజ్ గ్రూప్ వ్యవస్థాపకురాలు స్మితి భట్ దియోరా తదితరులు పాల్గొన్నారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరాం సంస్థ ఆర్థిక వ్యవహారాలలో ఫైనాన్షియల్ ఇంజినీరింగ్ ప్రక్రియ చేపట్టి సంస్థకు బలమైన ఆర్థిక పునాది వేశారు. ముఖ్యంగా సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రమైన ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించడంలో కీలకపాత్ర పోషించారు. వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించడం కోసం రెండు ఏజెన్సీలను ఏర్పాటు చేసుకొని అధ్యయనం జరుపుతున్నారు. కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కూడా దక్కించుకోవడం విశేషం. రాజస్థాన్ లో సోలార్, థర్మల్ ప్లాంట్ల ఏర్పాటుకు ఒప్పందం చేసుకోవడంలో ప్రత్యేక చొరవ చూపారు. ముఖ్యంగా కార్మిక సంక్షేమ కార్యక్రమాలు, సమీప గ్రామాల్లో సామాజిక బాధ్యత కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేయడాన్ని నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. అదే సమయంలో కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా కార్మికులందరికీ కోటి రూపాయల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. సంస్థ వ్యాపార విస్తరణలోనే కాకుండా పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వయంగా 20 వేల కు పైగా మొక్కలు నాటడాన్ని కొనియాడారు. గత ఏడాది కాలంగా చేపట్టిన విస్తృత అభివృద్ధి, సంక్షేమ, సీఎస్ఆర్ కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు బహూకరించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. తనకు ప్రతిష్టాత్మక అవార్డు రావడంపై సంస్థ సీఎండీ ఎన్.బలరాం హర్షం వ్యక్తం చేస్తూ ఇది సింగరేణి కార్మికులు, అధికారుల సమష్టి కృషికి దక్కిన గుర్తింపు అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణిని విశ్వవ్యాప్తం చేయడానికి ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు.

## రెండు రోజుల్లో మీ జీతాలు ఇప్పిస్తా , మున్సిపల్ కార్మికులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే.

**కాగజ్నగర్, సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె శుక్రవారం నాటికి 5వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరానికి సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు వచ్చి ముందుగా మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి అనంతరం యూనియన్ నాయకులతో కూడా మాట్లాడి మీ వేతనాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని అన్నారు. మీ తరఫున నేను ఈరోజు హైదరాబాద్ వెళ్లి మంత్రి తో మాట్లాడి రెండు రోజులలో మీ వేతనాలు మీకు అందే విధంగా చూస్తానని కార్మికులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు మా సమస్య పరిష్కారం అయ్యేంతవరకు మేము ఇక్కడి నుంచి వెళ్ళేది లేదు,మా దీక్ష విరమించేది లేదు అని వెళ్తే జీతం తీసుకునే వెళ్తాం అని అన్నారు. మాకు నాలుగు నెలల జీతాలు రాక మా కుటుంబ పోషణ భారంగా, కష్టంగా మారిందని, కనీసం తినడానికి కూడా తిండి లేదని వారు వాపోయారు. ఈ దీక్షా శిబిరానికి సీనియర్ సిటిజన్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మార్త సత్యనారాయణ వచ్చి మద్దతు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు శంకర్,సెక్రటరీ సంజీవ్తో పాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



# సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మిద్దాం

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సెప్టెంబర్ 19,సూర్య మేజర్ న్యూస్:**



సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు లతో



కలిసి పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 16వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న పోషణ మాసం కార్యక్రమాన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో ప్రతిరోజు నిర్వహిస్తున్న కార్యక్రమాలను పర్యవేక్షించాలని, విద్యాశాఖ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టిక ఆహారం పై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భిణులు తమ వివరాలు నమోదు చేసుకుని, సమయానుసారంగా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా అవగాహన కల్పించడంతో పాటు వారి ఇండ్లలోని మగవారికి పాటించవలసిన జాగ్రత్తలను వివరించాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు అవసరమైన వైద్య పరీక్షలను సకాలంలో అందించాలని తెలిపారు. సూపర్ వైజర్లు తమ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అంగన్వాడీ టీచర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వామ్యం చేయాలని, మూత్రశాలలు లేని అంగన్వాడి కేంద్రాలను గుర్తించి ఉపాధి హామీ పథకం క్రింద ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పోషణ మాసం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించి పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి సుధాకర్, సి. డి. పి. ఓ. విజయ, రజిత, పోషణ్ అభియాన్ జిల్లా సమన్వయకర్త సౌజన్య, జిల్లా ప్రాజెక్టు సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టైక్వాండో శిక్షణలు వ్యక్తిత్వ ఆత్మరక్షణకు అవసరం : మాజీ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్

**నిర్మల్ సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్.**

వ్యక్తిత్వ ఆత్మరక్షణ కోసం టైక్వాండో శిక్షణలు ఎంతో అవసరమని మున్సిపల్ మాజీ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. నేషనల్ ఒలింపిక్ స్పోర్ట్స్ టైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ శిబిరాన్ని ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ,టైక్వాండో అన్ని స్థాయిలలో గౌరవం పొందుతుందని, విద్యార్థులు కరాటేతో పాటు దీని పట్ల కూడా ఆకర్షితులవుతారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు బెల్టులను పంపిణీ చేసారు.

## సీజ్ చేసిన ట్రాక్టర్లను దౌర్జన్యంగా తీసుకెళ్లారు -ముఖడే ఉత్తమ్ అనుచరులతో అటవీ కార్యాలయంపై దాడి ప్రయత్నం- ఫారెస్ట్ అధికారులపై దాడి లక్ష్యంగా మారింది- సిరిచెల్మ టైగర్ జోన్ రేంజ్ అధికారి నాగవత్ స్వామి - పోలీసుల అదుపులో ఆందోళనకారులు

**సిరికొండ, సెప్టెంబర్ 19 సూర్య మేజర్ న్యూస్**

ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ తన అనుచరులు పెద్ద ఎత్తున తరలివచ్చి అటవీ శాఖ కార్యాలయంపై దాడికి ప్రయత్నించడమే కాకుండా,దౌర్జన్యంగా సీజ్ చేసిన రెండు ట్రాక్టర్లను తీసుకెళ్లారని సిరిచెల్మ టైగర్ జోన్ రేంజ్ అధికారి నాగవత్ స్వామి అన్నారు. మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు విధి నిర్వహణలో భాగంగా గోపాల్ పూర్ బీట్ వాయిపేట్ సెక్షన్ గోకుల్ నగర్ గ్రామ శివారులో గస్తీ నిర్వహిస్తుండగా రిజర్వ్ ఫారెస్ట్ లో అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లలో నింపుతుండగా పట్టుకొని కేసు నమోదు చేసి సిరికొండ అటవీ శాఖ కార్యాలయానికి తరలించామని అన్నారు.అప్పటికే రేంజ్ కార్యాలయంలో రెండు సీజ్ చేసిన ట్రాక్టర్లు ఉన్నాయని అన్నారు.దీంతో అటవీ శాఖ కార్యాలయానికి ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ముఖడే ఉత్తమ్ అనుచరులు దాదాపుగా 300 మందితో కలిసి విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ లు చంద్రారెడ్డి,సత్తయ్య, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లు హిరాలాల్,ప్రవళిక,సంతోష్,భీంసింగ్ల మీద దాడికి ప్రయత్నించడమే కాకుండా అటవీశాఖ కార్యాలయాన్ని ముట్టడించి బూతు పదాలతో దూషించారని అన్నారు.ఎస్ఐ పూజ తన పోలీస్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని ఆందోళన కారులను సముదాయించిన వినకుండా గొడవ చేసి దౌర్జన్యంగా ట్రాక్టర్లను తీసుకెళ్లిపోయారని తెలిపారు.దాడికి ప్రయాణించిన ముఖడే ఉత్తమ్,ఆయన అనుచరులపై,వారికి సహకరించిన కొందరిపై పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశామని తెలిపారు.



## డిపిటి ప్రీమియర్ లీగ్ పోస్టర్లను ఆవిష్కరించిన నిర్మల్ రూరల్ సిఐ

**సారంగాపూర్,సెప్టెంబర్ 20,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని దుప్య తాండ గ్రామంలో ఈనెల 23 నుండి ప్రారంభం కానున్న డిపిటి ప్రీమియర్ లీగ్ పోస్టర్లను నిర్మల్ రూరల్ సీఐ కృష్ణ,మండల




ఎస్సై శ్రీకాంత్ తో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని,యువకుల మధ్య సఖ్యతకు తోడ్పడతాయని,ఆయన అన్నారు.ఈ క్రికెట్ పోటీలలో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా 30 వేల నగదు,రెండవ బహుమతిగా 15000,రూపాయల నగదు,మూడవ బహుమతిగా 7000 రూపాయల నగదు అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.క్రికెట్ పోటీల మరింత సమాచారం కోసం అజయ్ 6302900160,బంటీ 9398801968,రవి 9493339061 నెంబర్లలో సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.డిపిటి ప్రీమియర్ లీగ్ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాదవ్ ప్రహ్లాద్, రాజు,అభినయ్,రాథోడ్ రవీందర్,శ్రీకాంత్, చౌహాన్ తేజ,జాదవ్ రోహిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠగా సాగిన పాఠశాల విద్యార్థుల ఎన్నికలు

**సారంగాపూర్,సెప్టెంబర్ 20,సూర్య మెజర్ న్యూస్**

మండలంలోని చించోలి (బి ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్ బాయ్,హెడ్ గర్ల్,లను ఎన్నుకునేందుకు శుక్రవారం రోజు ఎన్నికలను నిర్వహించారు. హెూరాహెూరీగా సాగిన ఎన్నికలలో హెడ్ బాయ్ గా పల్లెర్ల రాఘవ,హెడ్ గర్ల్ గా షేక్ అలీమా లు గెలుపొందారు.గెలుపొందిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.విద్యార్థులకు ప్రత్యేక్ష ఎన్నికల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు మునీందర్ రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షులు పోశెట్టి,మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ,ఏఎంసి డైరెక్టర్ అహ్మద్ ముక్తార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ షఫీక్,శ్రీలత,లక్ష్మణ్, ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో మొదటి ప్రాధాన్యత

## - పట్టణ ఎస్ఐ రాజశేఖర్

**మందమర్రి, సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్.**

క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్ విద్యార్థులకు సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన అండర్ 19 బాల బాలికలకు మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ (మోడల్) పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం కబడ్డీ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై రాజశేఖర్ హాజరై విద్యార్థులకు నిర్వహించిన కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆట పాటల్లోనూ తగిన నైపుణ్యం సాధించాలన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా కారులుగా ఎదగాలన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సార తస్నీమ్ మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాలమేరకు దసరా సెలవుల నేపథ్యంలో కళాశాలలో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసి, దసరా సెలవుల అనంతరం పరీక్షలు ఉంటాయి కాబట్టి తల్లి తండ్రులు పిల్లల పిల్లలపై దృష్టి సారించి పరీక్షలకు సన్నద్ధం చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. గత మాసంలో పాఠశాలలో నిర్వహించిన స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్‌లో విజయం సాధించిన విద్యార్థులకు వివిధ బాధ్యతలు అప్పగిస్తూ బ్యాడ్జెస్ ప్రదర్శించి విద్యార్థులకు బాధ్యతను తెలియజేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలను విజయవంతం చేసిన ఎస్సై, విద్యార్థులు వారి తల్లిదండ్రులకు, పాఠశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్, ఎస్ఐ రాజశేఖర్, ఏఎస్ఐలు మాజీద్ ఖాన్, మిలింద్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు.







# వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# నియర్ బై ఈవెంట్

**మందమర్రి, సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్.**

61 వ వార్షిక క్రీడాల్లో భాగంగా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నియర్ బై ఈవెంట్ ను ఏరియాలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక సిఈఆర్ క్లబ్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాక్టింగ్ జనరల్ మేనేజర్ విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్, బ్రాంచ్ సెక్రటరీ సైలంద్ర సత్యనారాయణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి & ఎం.డి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని, సీనియర్ క్రీడాకారులు సంస్థలు పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని అన్నారు. ఈ క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శరీర దృఢత్వానికి తోడ్పడతాయని వారన్నారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల గౌరవ కార్యదర్శి (సీనియర్ పి.ఓ, జియం ఆఫీస్) ఎం కార్తీక్ , అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపెర్వైసర్ అశోక్, డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ, శాఖ శ్రీను జనరల్ కెప్టెన్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.






## బస్సులు సంఖ్య పెంచి ప్రయాణికుల కష్టాలు తొలగించండి

**మందమర్రి, సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్.**

మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం కోట్లు ఖర్చు చేసి నిర్మించిన మార్కెట్ టిఎస్ఆర్టిసి బస్టాండ్‌లోకి సరిపడా బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మేరకు ప్రజల అవసరాలకు అనుగుణంగా మందమర్రి మార్కెట్ నుండి జిల్లా కేంద్రమైన మంచిర్యాలకు, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు వెళ్లే బస్సులు పట్టణ మార్కెట్ లో గల బస్టాండ్‌లోకి వచ్చే బస్సుల సంఖ్య పెంచాలని మంచిర్యాల టిఎస్ఆర్టిసి డిపో మేనేజర్ సీరం జనార్దన్ కు మందమర్రి యూత్ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ మందమర్రి మార్కెట్ నుండి హైదరాబాద్‌కి గత కొద్ది కాలం నుండి బస్సులు రావడం లేదని వాటిని పునరుద్ధరించాలని కోరామని తెలిపారు. నిరంతరం ప్రయాణించే స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని మందమర్రి మార్కెట్ నుండి మంచిర్యాలకు అదనంగా బస్సులు వేయాలని, వీలుకాని పక్షంలో బెల్లంపల్లి నుండి మంచిర్యాలకు వెళ్లే బస్సులను ఉదయం మూడు, సాయంత్రం మూడు ట్రిప్పులు మార్కెట్ బస్టాండ్ లోనికి వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరామని తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించిన డిపో మేనేజర్ సీరం జనార్దన్ అతి త్వరలో మందమర్రి మార్కెట్ నుండి హైదరాబాద్ కు బస్సు వేస్తామని, మార్కెట్ నుండి మంచిర్యాలకు ఒక ట్రిప్ బస్సుని పెంచుతామని, అలాగే మందమర్రి మార్కెట్లో ఉదయం 9 గంటలకు వెళ్లే మంచిర్యాల బస్సు 20 నిమిషాల పాటు మార్కెట్ బస్టాండ్ లోనే ఆపుతామని హామీ ఇచ్చారు. డిపో మేనేజర్ కు వినతిపత్రం అందించిన వారిలో యూత్ కాంగ్రెస్ నాయకులు రామసాని సురేందర్, ఎండి తౌసిఫ్, బొజ్జ గణేష్, రేగుంట కిరణ్, మేరుగు సతీష్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 19 సూర్య మేజర్ న్యూస్**


ఖానాపూర్ మండలంలోని కేజీబీవీ జూనియర్ కళాశాల విద్యార్థినిలకు ఫోక్సో చట్టం గురించి భరోసా కేంద్రం నిర్మల్ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. బాల్య వివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ మోసాలు మొదలగు వాటి గురించి విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాహుల్ గైక్వాడ్, కళాశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, పోలీస్ సిబ్బంది, కేజీబీవీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులకు అన్ని వసతులు సదుపాయాలు కల్పిస్తాం

### -జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జి రాధిక

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 19 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ భవిత కేంద్రంను జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ జి రాధిక సందర్శించి, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పరిచి, వారితో మాట్లాడారు. దివ్యాంగ విద్యార్థులకు జిల్లా న్యాయ సేవ సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయవచ్చని వారికి సూచించారు. దివ్యాంగ విద్యార్థులు దైవంతో సమానమని,తల్లిదండ్రులు వారి ఆలనా పాలన చూస్తూ చక్కని కార్యం నిర్వహిస్తున్నారని ఆమె కొనియాడారు. వారి అవసరాలను గుర్తించి, వారికి కావాల్సిన సదుపాయాల గురించి, వారి విద్యాభివృద్ధికి భవిత కేంద్రాలను సంప్రదించి తెలుసుకోవాలని సూచించారు. వారికి అవసరమైన ఉపకరణాలు, వైద్య సేవలు అవసరమైన వారికి తమ సంస్థ ద్వారా అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లా విలీన విద్యా సమన్వయకర్త ఎన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా విద్యాశాఖ ద్వారా దివ్యాంగ విద్యార్థులకు విద్యను అందించడంతోపాటు,వారికి అవసరమైన నగదు ప్రోత్సాహకాలు, ఉపకరణాలు కూడా జిల్లాలో గల భవిత కేంద్రాల ద్వారా అందిస్తున్నామని తెలియజేశారు. ఖానాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి చిక్యాల రత్నాకర్ రావు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు పింఛన్ సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని, అవసరమైన వారు కూడా తమ కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, విలీన విద్య రిసోర్స్ పర్సన్లు లక్ష్మి, శంకర్‌లు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




### బాలశక్తి కార్యక్రమంలో భాగంగా

## బ్యాంకింగ్ అవగాహనా కార్యక్రమం

### ప్రతి విద్యార్థి బ్యాంకింగ్ కార్యకలాపాలపై అవగాహన కలిగి ఉండాలి - లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ గోపాల్.

**సొన్, సెప్టెంబర్ 19, సూర్య మేజర్ న్యూస్.**

సొన్ మండలం వెల్మల్ బొప్పారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలశక్తి కార్యక్రమంలో భాగంగా బ్యాంకింగ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌డీఎం మాట్లాడుతూ, జిల్లాలో బాలశక్తి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయని, వాటిలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. విద్యార్థులు రోజువారీ బ్యాంకు లావాదేవీలు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎం వినియోగం, పాయింట్ ఆఫ్ సేల్ (పి.ఓ.ఎస్), ఐఎంపిఎస్, ఆర్టీజిఎస్, నెఫ్ట్ తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తరచూ సమీప బ్యాంకులకు తీసుకెళ్లి అక్కడి లావాదేవీలను ప్రత్యక్షంగా చూపించాలని, తద్వారా సైబర్ క్రైమ్ వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితో పాటు వివిధ బ్యాంకుల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

8వ పే కమిషన్ కమిటీని ఏర్పాటు చేయాలి

### రైల్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై

## యూనియన్ నాయకుల నిరసన

**కాగజ్ నగర్ టౌన్ సెప్టెంబర్ 19 సూర్య మేజర్ న్యూస్**

రైల్వే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణమే 8వ పే కమిషన్ కమిటీని ఏర్పాటు చేయాలని SCRMU/AIRF యూనియన్ కార్యదర్శి (కాగజ్‌నగర్ బ్రాంచ్) రాజ్‌కుమార్ చౌదరి డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ ఆవరణలో యూనియన్ నాయకులు బిర్రు భాస్కర్, కైలాష్‌తో పాటు ఇతర సభ్యులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైల్వే ఉద్యోగులు, కార్మికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. 8వ పే కమిషన్ కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు బోనస్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు యూనియన్ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు కొనసాగుతాయని, ఈ పోరాటాల్లో యూనియన్ నాయకులు, సభ్యులు, ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని రాజ్‌కుమార్ చౌదరి పిలుపునిచ్చారు.